క్లుప్తంగా

10న వార్షికోత్సవం

స్టేషన్ మహబూబ్‌నగర్: తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన జిల్లా కేంద్రంలోని భారత్‌స్కౌట్స్, గైడ్స్ భవన్‌లో సంస్థ 4వ వార్షికోత్సవం, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు రావూరి వనజ, జి.శాంతారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్య అతిథులుగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, ప్రముఖ రచయిత, తెలంగాణ సాహిత్య అకాడమీ పూర్వ కార్యదర్శి డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ వంగీపురం శ్రీనాథాచారి తదితరులు హాజరవుతారని తెలిపారు. అదే విధంగా కవి సమ్మేళనం, నృత్యప్రదర్శనలు ఉంటాయని తెలిపారు.

సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



గండేడ్: సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పగిడ్యాల్‌లో సీసీరోడ్డు పనులు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మన్యపురెడ్డి, అంజిలయ్య, మోహన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, నారాయణ, మహేందర్, రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దాతకు సత్కారం

అడ్డాకుల: మూసాపేట రామస్వామి గుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయం వరకు ఇటీవల కరెంటు స్తంభాలను ఏర్పాటు చేశారు. దీని కోసం సుమారు రూ.1.35లక్షల విలువైన 30 కరెంటు స్తంభాలను అందజేసిన దాత బెక్కరి సునీత రాజశేఖర్‌రెడ్డిని శుక్రవారం ఆలయ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. చైర్మన్ నరేందర్‌సాగర్, సభ్యులు తదితరులు ఉన్నారు.

వన్‌టౌన్ సీఐగా అప్పయ్య



మహబూబ్‌నగర్ క్రైం: వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐగా అప్పయ్య శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అప్పయ్య ఇప్పటి వరకు విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌లో సీఐగా పని చేసి బదిలీపై వచ్చారు. గతంలో వన్‌టౌన్‌లో ఎస్‌ఐగా కూడా ఆయన విధులు నిర్వహించారు. కాగా ఇక్కడ పని చేస్తున్న భీంకుమార్‌ను గద్వాలకు బదిలీ చేశారు.

పారిశుద్ధ్య కార్మికుడు అదృశ్యం

జడ్చర్ల: స్థానిక వెంకటేశ్వర కాలనీకి చెందిన చిట్యాల రమేశ్(45) ఈనెల 4 నుంచి కనిపించకుండా పోయాడని సీఐ ఆదిరెడ్డి తెలిపారు. మున్సిపల్‌లో పారిశుద్ధ్య కార్మికుడుగా పనిచేస్తున్న ఆయన బహిర్భూమికి వెళ్తున్నానంటూ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. శుక్రవారం భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

బెల్టు షాపుపై దాడి

జడ్చర్ల: మండలపరిధిలోని మాచారం గ్రామంలో పల్లె రాములు తన కిరాణా దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయిస్తుండగా శుక్రవారం పోలీసులు తనిఖీలు చేపట్టి మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ ఆదిరెడ్డి తెలిపారు. బెల్టు షాపులు నిర్వహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): హైదరాబాద్‌లో ఈనెల 9, 10 తేదీల్లో 50 వసంతాల సందర్భంగా నిర్వహించే పౌర హక్కుల సభ విజయవంతం చేయాలని తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా సమన్వయ కర్త బిచ్చారెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సభకు ప్రజలు, మేధావులు, ప్రజాస్వామిక వాదులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. రాజ్యహింసకు వ్యతిరేకంగా పోరాడుతున్న క్రమంలో పౌర హక్కుల సంఘం కార్యకర్తలు ఎంతోమంది కుట్రపూరిత దాడులకు గురయ్యారని అన్నారు. ఎంతమంది అమరులైనా ఉద్యమం ఆగదని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడం కర్తవ్యంగా భావించాలని కోరారు.

నేడు కల్యాణం

నవాబుపేట: మండల కేంద్రంలోని కాశీ విశ్వనాథస్వామి దేవాలయంతో పాటు ఇప్పటూర్‌లో వెలసిన రామలింగేశ్వర ఆలయంలో శనివారం శివ పార్వతుల కల్యాణం నిర్వహించనున్నారు. అనంతరం అన్నదానం చేపట్టనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.



వీరన్నపేట పెద్దశివాలయంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి



జిల్లా కేంద్రంలోని సాంబశివాలయంలో పూజలు చేస్తున్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్



మహమ్మదాబాద్‌లో శివాలయంలో ..

మహాదేవ శంభో..



భక్తితో నమస్కరిస్తున్న యువతి



అడ్డాకులలో బిందెసేవ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మహాశివరాత్రి పురస్కరించుకుని గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాల్లోని శివాలయాలు భక్తజనంతో కిక్కిరిసిపోయాయి. జిల్లా కేంద్రం వీరన్నపేట్ పెద్ద శివాలయంలో ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, సాంబశివాలయంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ పాల్గొని పూజలు చేశారు.

- జడ్చర్ల పరిధిలో మీనాంబరం పరుశవేదీశ్వర ఆలయంలో భక్తులు ఉదయం నుంచే బారులు తీరారు. బాదేపల్లి భాగ్యేశ్వరాలయంలో శివపార్వతుల కల్యాణం చేపట్టారు. చలమేశ్వర ఆలయం, వాసవీ కన్యకాపరమేశ్వరి, సాయినగర్ సకలదేవతల ఆలయం, శివగిరిక్షేత్రంతోపాటు అన్ని ఆలయాల్లో అభిషేకాలు చేశారు.
- రాజాపూర్ మండల కేంద్రంతో పాటు తిరుమలాపూర్, చొక్కంపేట్, కుచ్చర్‌కల్, గుండ్లపొట్లపల్లి, ఈద్గాన్‌పల్లి, మల్లేపల్లి, రాయపల్లి ముదిరెడ్డిపల్లి తదితర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు అభిషేకాలు నిర్వహించారు. భూత్పూర్ మున్సిపాలిటీతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శివనామస్మరణ మార్మోగింది.
- హన్వాడ మల్లికార్జునస్వామి ఆలయంలో శివపార్వతుల కల్యాణం నిర్వహించారు. ఆలయధర్మకర్త చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.
- ధర్మాపూర్ గ్రామంలోని పాత శివాలయంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భక్తులు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.
- గండేడ్ పరిధిలోని వెన్నాచేడ్, సల్కర్‌పేట్, పగిడ్యాల్, కొంరెడ్డిపల్లి, రుసుంపల్లి, చిన్నవార్వాల్, పెద్దవార్వాల్, రంగారెడ్డిపల్లి, లింగాయిపల్లి తదితర గ్రామాల్లోని ప్రజలు ఉపవాస దీక్షలతో సమీప శివాలయాలకు వెళ్లి శివుడి దర్శనం చేసుకున్నారు. అంతర్‌గంగా లింగేశ్వరస్వామి జాతర ఉత్సవాలు ప్రారంభం అయిన నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం శకటోత్సవం నిర్వహించారు.

శివపార్వతుల కల్యాణం జరిపించారు.

- మహమ్మదాబాద్ పరిధిలో నంచర్ల, జూలపల్లి, మొకర్లాబాద్, గాధిర్యాల్, వెంకట్‌రెడ్డిపల్లి తదితర గ్రామాల్లో భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు.
- అడ్డాకుల పరిధిలోని కందూర్ రామలింగేశ్వరస్వామి ఆలయానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. అడ్డాకులలో గ్రామస్తులు ప్రతి ఇంటి నుంచి కలశంలో నీళ్లను తీసుకొచ్చి బస్టాండ్ వద్ద బిందెసేవ కార్యక్రమాన్ని నిర్వహించిన తర్వాత శివాలయంలో అభిషేకాలు చేశారు. మూసాపేటలోని రామస్వామి గుట్ట రామలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. పోల్కంపల్లి శివారులో ఉన్న చంద్రమౌళీశ్వరస్వామి ఆలయం భక్తులతో కిక్కిరిసింది.
- చిన్నచింతకుంట పరిధిలోని చిన్న వడ్డేమాన్ సమీపంలో వెలిసిన రామ లింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు వైభవంగా నిర్వహించారు.
- మిడ్జిల్‌లో శివదీక్ష చేపట్టిన భక్తులు ప్రత్యేక పూజల అనంతరం ఇరుముడితో శ్రీశైలం బయలుదేరారు.
- నవాబుపేట పరిధిలో మరికల్ కోటచింతల బసవేశ్వరాలయం, ఇప్పటూర్ శివాంజనేయ స్వామి దేవాలయం, లోకిరేవు వీరభద్రాలయాలు భక్తులతో నిండిపోయాయి.
- బాలానగర్ మండల కేంద్రంతోపాటు మోతీఘణాపూర్, హేమాజిపూర్, చిన్నరేవళ్ళి, కేతిరెడ్డిపల్లి, పెద్దరేవళ్ళి, ఉడిత్యాల, పెద్దాయపల్లి, గుండేడ్, నేరళ్ళపల్లి గ్రామాల్లోని శివాలయాలకు శివభక్తులు పోటెత్తారు.
- దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో శుక్రవారం ఘనంగా మహా శివరాత్రి వేడుకలు జరిగాయి. గుడిబావి రామలింగేశ్వర దేవాలయం, మండల కేంద్రంలో కల్యాణోత్సవం నిర్వహించారు. నార్లోని కుంట్ల, గోప్లాపూర్, నాగారం ఆలయాల్లో అభిషేకాలు పూజలు చేశారు.

మన్యంకొండకు పోటెత్తిన భక్తులు



మన్యంకొండలోని శివాలయంలో భక్తులు

మన్యంకొండ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం మహాశివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి భక్తులు ఉపవాస దీక్షలతో మన్యంకొండకు తరలివచ్చారు. స్వామివారిని దర్శించుకొన్నారు. శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు నడిపించారు. దేవస్థానం చైర్మన్ అళహరి మధుసూదన్‌కుమార్, ఈఓ శ్రీనివాసరాజు, సూపరింటెండెంట్ నిత్యానందచారి తదితరులు పాల్గొన్నారు.



మరికల్ కోటచింతల బసవేశ్వర ఆలయంలో..



దేవరకద్రలో..



అంతర్‌గంగా లింగేశ్వరస్వామి ఆలయంలో..



రాజాపూర్‌లోని శివాలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



మీనాంబరం పరుశవేదీశ్వర ఆలయంలో అభిషేకం



రాజాపూర్‌లోని శివాలయంలో శివుడికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు



మూసాపేటలో శివలింగానికి పూజలు



మిడ్జిల్ శివాలయంలో ..



బాలానగర్ అమ్మపల్లి శివాలయం వద్ద భక్తులు



జిల్లాకేంద్రంలో అభిషేకం చేస్తున్న భక్తులు

మహిళల అభ్యున్నతికి కృషిచేయాలి



జడ్చర్లలో మహిళలతో జిల్లా జడ్జి శ్రీదేవి



జిల్లాకేంద్రంలో మహిళా వ్యాపారిని సన్మానిస్తున్న లేబర్ సంఘం నాయకులు



జిల్లాకేంద్రంలో మహిళలను సన్మానిస్తున్న ప్రతినిధులు

సాక్షినెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం మహిళాదినోత్సవం ఘనంగా నిర్వహించారు.

- జిల్లా కేంద్రం క్రిస్టియన్‌కాలనీలోగల ఎంబీ ప్రార్థనా మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 60ఏళ్ల పైబడిన మహిళలను ఘనంగా సన్మానించారు. స్త్రీల సమాజం చైర్మన్ రత్నమ్మ, వైస్ చైర్మన్ ఎస్తేరు, కార్యదర్శి విజయ, కోశాధికారి సరోజనమ్మ, మంజుల, సువార్త, ఎం.ఎల్యా, సునీత, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.
- పాలమూర్ లేబర్ సంఘం జిల్లా అధ్యక్షుడు గడ్డమీదిగోపాల్ మహిళ అభ్యున్నతికి అందరూ సహకరించాలని అన్నారు. సంఘం ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో చిరువ్యాపారాలు నిర్వహించే మహిళలను సన్మానించారు. మురళీ ముదిరాజ్, నాచా శ్రీనివాస్‌యాదవ్, బుర్రసురేష్, దినేష్‌భూపతి, వెంకట్ పాల్గొన్నారు.
- యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఉమాదేవి.. జిల్లా కేంద్రంలోని కేజీబీవీలో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేష్, రవికుమార్, సునీత, రాదమ్మ, రుకియా సుల్తానా తదితరులు పాల్గొన్నారు.
- జడ్చర్లలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా జడ్జి శ్రీదేవి పాల్గొని ప్రసంగించారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. దశాబ్దకాలం కిందటి పరిస్థితులు నేటి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని, మహిళలు పురుషులతో సమానంగా కొన్ని రంగాల్లో పైచేయి సాధిస్తున్నారన్నారు. పట్టణ ప్రముఖ మహిళలు వీణ, విజలక్ష్మి, రాజేశ్వరి, కల్పన తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని చేయూత రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన డైరెక్టర్ వినయ్‌కుమార్ ఉచిత కుట్టు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. ట్రస్ట్ చైర్‌పర్సన్ మార్త డేవిడ్, శిక్షకులు రఫియా, శ్రీలతలు పాల్గొన్నారు.

హరీశ్‌రావు వ్యాఖ్యలు సరికావు



మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: ఉద్యోగులకు వేతనాలు చెల్లింపులపై మాజీ మంత్రి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని టీపీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు శ్యాంబాబు, రమాకాంత్‌లు పేర్కొన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలో హరీష్‌రావు దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. భూపతిసింగ్, ఆనంద్‌రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, ఖదీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో

ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలపై మాజీ మంత్రి హరీశ్‌రావు వ్యాఖ్యలు చేయడం ఆక్షేపనీయం అని టీ ఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ అన్నారు. ఈమేరకు జిల్లా కేంద్రంలోని యూటీఎఫ్ కార్యాలయంలో ఆఫీస్ బేరర్స్ సమావేశంలో మాట్లాడారు. అదేవిధంగా ఈనెల 9, 10వ తేదీల్లో నిర్వహించే యూటీఎఫ్ రాష్ట్రస్థాయి సమావేశాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. జిల్లా కార్యదర్శి రవికుమార్ ఉపాధ్యక్షులు ఉమాదేవి, కోశాధికారి భాస్కర్, అజయ్, కిష్ట్యనాయక్, హేమంత్‌కుమార్, మన్యం, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

స్టేషన్ మహబూబ్‌నగర్: పట్టణంలోని హనుమాన్‌నగర్ వీధి నీలకంఠ మల్లికార్జున స్వామి 34వ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కలశారాధన, మహారుద్రాభిషేకం, భస్మాభిషేకం, పుష్పాభిషేకం, పంచామృతాభిషేకం, అలంకారం, నైవేద్యం, మహామంగళహారతి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివునికి నదీ జలాలతో అభిషేకం చేశారు. అర్చకులు శివపార్వతుల కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. భక్తులతో శ్రీనీలకంఠ మల్లికార్జునస్వామి దేవస్థానం కిటకిటలాడింది. దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో దేవస్థానం కమిటీ గౌరవ అధ్యక్షులు చిన్నయ్య, అధ్యక్ష, కార్యదర్శులు కొళ్ల శివశంకర్, కూనె స్వామి, కోశాధికారి సోమయ్య, ఉపాధ్యక్షులు బందిగె గోపి, అశోక్‌రాజు, కృష్ణంబాబు తదితరులు పాల్గొన్నారు.



శివలింగానికి అభిషేకం చేస్తున్న భక్తులు

నేడు పల్లకీ సేవ...

శ్రీనీలకంఠ మల్లికార్జునస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు (శనివారం) పల్లకీ సేవ నిర్వహిస్తున్నట్లు కమిటీ ప్రతినిధులు తెలిపారు. రుద్రాభిషేకం, ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. పల్లకీసేవ వైభవంగా నిర్వహిస్తామని, భక్తులు ఈ బ్రహ్మోత్సవాల్లో పాల్గొనాలని వారు కోరారు.

ఓటుహక్కును సద్వినియోగం చేసుకోవాలి



నారాయణపేట రూరల్ : ప్రతి ఒక్కరికీ ఓటుహక్కు వినియోగించుకునే స్వేచ్ఛ ఉందని, భయపడకుండా తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌ఐ కృష్ణదేవ్ అన్నారు. మండలంలోని చిన్నజట్రం, జాజాపూర్ గ్రామాల్లో శుక్రవారం రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో పోలింగ్ శాంతియుత వాతావరణంలో నిర్వహించడానికి ఎన్నికల సంఘం, పోలీసుశాఖ అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు. ఎన్నికల విషయంలో ఎవరైన అవాంఛనీయ సంఘటనలకు పాల్పడే అవకాశం ఉన్నట్లు ఎవరి దృష్టికి వచ్చిన వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు.

పన్నులు తగ్గించాలని ఎమ్మెల్యేకు వినతి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

భూత్పూర్: పట్టణంలోని ఇండ్లు, వ్యాపార సంస్థలకు సంబంధించిన పన్నులు తగ్గించేలా చూడాలని స్థానికులు శుక్రవారం ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డికి విన్నవించారు. శుక్రవారం భూత్పూర్ వచ్చిన ఎమ్మెల్యేను వారు కలిసి సమస్య పరిష్కరించాలని కోరారు. కాగా సోమవారం మున్సిపల్ కమిషనర్‌తో వివరాలు సేకరించి తమకు తెలియజేయాలని పట్టణ అధ్యక్షుడు లిక్కి నవీన్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి లిక్కి విజయ్ గౌడ్‌కు ఎమ్మెల్యే సూచించారు. మండల అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్, గాల్‌రెడ్డి, రఘురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టీకాలు వినియోగించుకోవాలి



మాగనూర్: పశువులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు పశువు కాపరులు గాలికుంటు నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యురాలు యశోద సూచించారు. శుక్రవారం మండలంలోని ఆయా గ్రామాల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు. ఈ మేరకు.. ముందుజాగ్రత్తగా గ్రామాల్లో పశువుల కాపరులు తప్పకుండా వారి జీవాలకు గాలికుంటు నివారణ టీకాలు వేయించాలన్నారు. కార్యక్రమంలో వెటర్నరీ సిబ్బంది వినయ్‌కుమార్, యశోద, లక్ష్మి, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

'హరినామ సంకీర్తన'లో జైనల్లీపూర్ వాసులు



మహబూబ్‌నగర్ రూరల్: మండల పరిధిలోని జైనల్లీపూర్ శాంతిముఖ ఆంజనేయస్వామి భజన మండలి సభ్యులు తిరుమల అఖండ హరినామ సంకీర్తనలో శుక్రవారం పాల్గొన్నారు. స్వామివారి కీర్తనలు ఆలపించారు. మండలి సభ్యులు ఎల్పటి మన్యం, సున్నాల గోవర్ధన్, ఆంజనేయులు, యాదయ్య, ఎల్పటి నర్సిములు, యాదయ్య, సున్నాల శ్రీనివాసులు, ఎల్పటి బాలరాజు తదితరులు ఉన్నారు.